గిరిజనులు సాగుచేస్తున్న అటవీ భూములకు పోడుపట్టాలు మంజూరు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సాగు చేస్తున్న అటవీ భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం భూపట్టాలు మంజూరుకు సంబంధిత రెవెన్యూ అటవీశాఖ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ డిమాండ్ చేశారు. మండలం పరిధిలో ఉన్నటువంటి గిరిజన గ్రామాల్లో గిరిజనులు సాగుచేస్తున్న పోడు భూములకు భూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో రవీంద్ర డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి అనం తరం రెవెన్యూ డివిజనల్ అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏదైతే గిరిజనులు సాగు చేస్తున్నారో ఆ భూములకు పట్టాలు మంజూరు చేయాలని. కోరారు. అలాగే మల్లంపేట సమీంలోని ఉన్న గిరిజన గ్రామాలైన సీయోను వలస, కృపవలస , రామన్న వలస, దీవెన వలస , గిరిజన గ్రామాలను గోపాల రాయుడు పేట పంచాయతీలో ఓటర్లుగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని, అలాగే దత్తిరేజేరుమండలం. షికారు గంజి గ్రామంవద్ద ఉన్న ఎస్టీవలస గిరిజనులకు రేషన్ కార్డులుకు సంబంధించి. మైగ్రేషన్ సర్టిఫికెట్లు ఇవ్వడానికి సాలూరు రెవెన్యూ అధికారులు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయాని లేనిచో గిరిజన సమస్యలు పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలోఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, సిపిఐ బొబ్బిలి మండల కార్యదర్శి తాడంగి ఎండుదొర. శంకర్రావు సీతయ్య జీరా పాల్గొన్నారు.

యువత ప్రాణాలు బలితీస్తున్న ఆన్‌లైన్ యాప్ లను నిషేధించాలి

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర వాసు డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆన్‌లైన్ లో అనేక రకాల యాప్ లతో మోసాలకు పాల్పడు తున్న నిర్వాహకుల పై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆన్ లైన్ బెట్టింగ్ మొదలైన యాపులను తక్షణమే ప్రభుత్వం నిషేధించాలని, యాప్ ల నిర్వాహకుల బ్లాక్మెయిల్ వలన యువతరం ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూర వాసు డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి కాంప్లెక్స్ నుంచి కలెక్టరేట్ వరకు బూర వాసు నేతృత్వంలో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూర వాసు మీడియాలో మాట్లాడు తూ ఆన్లైన్ యాప్ లో జరిగే నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆన్లైన్ యాప్ ల ద్వారా ప్రజల్ని ఇబ్బంది పెట్టే ముఠాని అధికారులు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అ తక్కువ వడ్డీ అని ఆసలు పెట్టి ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చి భారీ వడ్డీలు వసూలు చేయడం వలన వాటిని కట్టలేకపోతే వారి కుటుం బ సభ్యుల ఫోటోలను మార్ఫింగ్ చేసి బ్లాక్మెయిల్ చేయడం వల్ల, ఫ్రెండ్లీ యాప్ ల ద్వారా అమ్మాయిలను నగ్నంగా చూపించి ఆ వీడియోలు చూపి డబ్బులకి బ్లాక్మెయిల్ చేయడం డబ్బులు ఇవ్వకపోతే ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెడతాం అని బ్లాక్మెయిల్ చేయడం వల్ల ఎందరో యువతరం ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఆన్‌లైన్ లో అనేక రకాల యాప్ లతో మోసాలకు పాల్పడుతున్న నిర్వహకుల పై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఆన్ లైన్ బెట్టింగ్ మొదలైన యాపులను తక్షణమే ప్రభుత్వం నిషేధించాలని డిమాండ్ చేశారు. యాప్‌ల నిర్వాహకుల బ్లాక్మెయిల్ వలన యువతరం ఆత్మహత్యలు చేసుకో కుండా కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని హెచ్చరించారు. యాప్ లు నిషేదించకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించి భవిషత్తు పోరాటాలకి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు జి. నిఖిల్, లక్ష్మి, సంధ్య, శిరీష, మౌనిక, స్వాతి, సురేష్, సాయి, హర్ష, గోపి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ కనబరచాలి : వీసీబీ డైరెక్టర్లు

విశాలాంధ్ర-రాజాం: విద్యార్థులు ప్రతిభ కనపరచాలని విశాఖపట్నం కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ల లు చెరువు ఆదినారాయణ శాస్త్రి, కండాపు ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ (వీసీబీ) రాజాం బ్రాంచ్ లో ఖాతాదారుల పిల్లలకు విద్యా ర్థులకు ప్రతిభ పురస్కారాలు 2023 అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆదినారాయణ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని కూడా పెంపొందించుకోవలసిన అవసరం అని, తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చేవారవుతారని అన్నారు. డైరెక్టర్ కండాపు ప్రసాద్ రావు మాట్లాడుతూ వీసీబీ ఖాతాదారుల పిల్లలకు ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ప్రతిభా పురస్కారాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ మేనేజర్ ఆర్ తిరుమలరావు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ జిఎల్‌వి ప్రకాష్‌రావు, అసిస్టెంట్ మేనేజర్ కనక మహాలక్ష్మి, స్థానిక బ్రాంచ్ కమిటీ మెంబర్స్ రంప జగదీశ్వర్ శర్మ, నక్క తవిటియ్య,బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు మేలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని శాసన మండలి సభ్యులు పెనుమత్స సురేష్ బాబు అన్నారు. మండలంలోని సీతారామునిపేట సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా వైసిపి ప్రభుత్వంపనిచేస్తోందన్నారు. జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు మాట్లాడు తూ జగనన్న సురక్షలో 11 రకాల సేవలను ఉచితంగా అందించడంతో పాటు, సంబంధిత ధృవ పత్రాలను వెంటనే జారీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపిటిసి మిరప శాంతకుమారి, సర్పంచులు రాంబార్కి రామారావు, పరిశినాయుడు, అట్టాడ శ్రీను, ఎంపిడిఓ గిరిబాల, డిప్యూటీ తహశీల్దార్ శైలజ, పంచాయతీ కార్యదర్శులు ఎం ధరణీశ్వరి, భవాని, కిరణ్ సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

టెన్త్ పోయిందని దిగులు పడకండి...!

మరలా ప్రభుత్వ స్కూల్లో పదిలో చేర్చుకునే అవకాశం

విశాలాంధ్ర-రామభద్రపురం: విద్యార్థిని విద్యార్థులుపదవ తరగతి పాస్ అవ్వ లేదని బాధపడవలసిన అవసరం లేదని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కామేశ్వరరావు తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 10 ఫెయిల్ అయిన విద్యార్థులను కూడా మరలా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతిలో చేర్పించుకోవడానికి అవకాశం కల్పించిందని అన్నారు. ఈ అవకాశాన్ని 10 వ తరగతి తప్పిపోయిన విద్యార్థులందరూ మరలా పాఠశాలలో చేరవచ్చునని అన్నారు. ఇప్పటివరకు మండల పరిధిలోని 9 మంది విద్యార్థులు జాయిన్ అవ్వడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు తప్పిపోయిన విద్యార్థులను గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు శశిభూషణ్ రావు, మురళి మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

అయుకట్టు పొలాలకు వెళ్లే సాగునీటి ఆటంకాలపై దృష్టి పెట్టాలి

పూర్తిగా పాడైన షట్టర్‌ను తొలగించేదెప్పుడు?

జిల్లా రైతుసంఘ ప్రధాన కార్యదర్శి బుడితి అప్పల నాయుడు

విశాలాంధ్ర-వంగర : తోటపల్లి రెగ్యులేటర్ లోనిపూర్తిగా పాడైన షట్టర్ ను తొలగించాలని జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి బుడితి అప్పల నాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన తోటపల్లి రెగ్యులేటర్ ను పరిశీలించిన అనంతరం ఫోనులో ఆయన మాట్లాడారు. ఈ షట్టర్ పాడైనందున అయుకట్టు భూములకు 419 క్యూ సెక్కుల నీరు అందించవలసిఉన్నటువంటి షట్టర్ ద్వారా అంతంత మాత్రంగా నీరు వస్తుంది తప్ప పూర్తి అయుకట్టు పొలాలకు నీరు అందటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే దీనిని తొలగించి అయుకట్టు భూములకు నీరందించాలని, లేని ఎడలా ఆందోళన చేపట్టటం తప్పదని హెచ్చరించారు. అంతేకాక ఆధునీకరణ పనులు పేరుతో కాలయాపన తప్ప జరిగిన పని లేదని మండిపడ్డారు. పాలకులు మారుతున్న తోటపల్లి కాలువ ఆయకట్టు రైతులకు కావలసిన సాగునీరు అందక రైతుల పడుతున్న ఇబ్బందులకు కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కరించే ఆలోచన ఎవరికి రావడం లేదని సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. బ్యారేజ్ పాడైన విషయాన్ని అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులైన ఈ అంశాలపై దృష్టి సారిస్తారా అంటే అది లేదని ధ్వజమెత్తారు. కాలువల ఆధునీకరణ పనులకు కావలసిన నిధులు విడుదల చేసిన పనులకు కాంట్రాక్టర్ కి బిల్లులు చెల్లించకపోవడంతో గత డిసెంబర్లో నీరుని నిలుపుదల చేసిన ఏప్రిల్ నెల వరకు ఎటువంటి ఆధునీకరణ పనులు చేపట్టడం చేయకపోవడం, నేటి వరకు ఆ పనులు పేరు చెప్పి ఖరీఫ్ సీజన్లో నీరు విడుదల చేయాల్సిన సమయాన్ని కాలయాపన చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ కు ముందు ఆయకట్టు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస ఖరీఫ్ సీజన్ కు ముందు ఆయకట్టు రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకొని అధిగమించి సాగునీరు ఇచ్చే విడిచిపెట్టే వారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అవేదనవ్యక్తం చేశారు. నీరు విడుదల చేసే ప్రజాప్రతినిధుల్లారా సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించండి, నిపుణుల దృష్టికైనా తీసుకెళ్లి పరిష్కరింప చేయాలని సంఘం విజ్ఞప్తి చేసిందని, లేదంటే ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించరు. కార్యక్రమంలో ఆయన వెంట కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామ్మూర్తి నాయుడు హాజరయ్యారు.

బాలికపై అత్యాచారం చేసిన యువకుడు అరెస్ట్

రిమాండ్ కు తరలించిన పోలీసులు

విశాలాంధ్ర-గరివిడి: మైనర్ బాలికను అత్యాచారం చేసిన యువకుడును అరెస్ట్ చేసినట్లు స్థానిక పోలీసులు విలేకరుల సమావేశంలో తెలిపారు. చీపురుపల్లి డి.ఎస్.పి ఏఎస్ చక్రవర్తి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవరావు, స్థానిక ఎస్సై ఎల్.దామోదరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గరివిడి మండలం వెదుళ్ల వలస గ్రామానికి చెందిన బెల్లాన సత్యవతి అనే మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన వర్రీ శివ ప్రేమిస్తున్నట్లు ఆమె తల్లికి తెలిసి గ్రామ పెద్దల ముందు ఈ విషయాన్ని చెప్పగా, గ్రామస్తులు పెద్దలు మందలించారు. తరువాత వర్రి శివ ఏలూరు తన పని నిమిత్తం వెళ్లిపోయి మైనర్ బాలిక బెల్లన సత్యవతికి మాయ మాటలు చెప్పి ఏలూరు రప్పించుకున్నాడు. అది తెలిసి గరివిడి పోలీసు వారు మైనర్ బాలిక సత్యవతి ఆచూకీ కై పార్టీలను పంపి రాజమండ్రిలో గుర్తించి సత్యవతి ని తీసుకొని రావడం జరిగింది. బాలికను పోలీస్ స్టేషన్కు తీసుకు వచ్చిన తర్వాత ఆమె చెప్పిన ప్రకారం వర్రీ శివ పలుమార్లు అత్యాచారం చేసినట్లు తెలియ చేయగా తేదీ 19/07/2023 నాడు కేసు నమోదు చేసి ఈ దినము అనగా తేది 20/07/2023 ఉదయం 10 గంటలకు ముద్దాయి వర్రి శివరాంని పెనుబర్తి జంక్షన్ వద్ద చీపురుపల్లి డి.ఎస్.పి ఏ ఎస్ చక్రవర్తి రిమాండ్ కు తరలిస్తున్నట్టుగా చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

శతశాతం అర్హులను గుర్తించేందుకే జగనన్న సురక్ష

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శతశాతం అర్హులను గుర్తించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలం దారపర్తి, బొడ్డవర గ్రామసచివాలయాల వద్ద గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాలను ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సందర్శించారు. ఈ సందర్భముగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యద్భుతంగా ప్రజా సేవల కల్పన జరుగుతున్నదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించమే మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి అభిమతమని పేర్కొన్నారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజాహిత కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. సేవా రుసుములు లేకుండా అందజేసే సేవలు కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రాలు, డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం, భూ కొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు, ఆన్లైన్లో భూమి వివరాల నమోదులో మార్పులు చేర్పులు, వివాహ ధృవీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లో), ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటా కు సంబంధించి కుటుంబ వివరాలు కొంతమంది సభ్యులు పేర్లు తొలగింపు, ఇవన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని అర్హులైన ప్రజలు ఉచితంగా వినియోగించుకోవచ్చని తెలియజేశారు. లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగే ఈ బృహత్తర కార్యమే జగనన్న సురక్ష అని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలని, ఇంకా ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి అందని వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ది పొందుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు మంజూరైన సర్టిఫికెట్లను ఎమ్మెల్సీ రఘురాజు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మాజీ ఎం.పి.పి ఒంటి అప్పారావు, స్థానిక సర్పంచ్ సన్యాసి & ఎం.పి.టి.సి లక్ష్మి, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, పెదఖండేపల్లి సర్పంచ్ రమణ, ఎం.పి.టి.సి దేముడు, కిల్లంపాలెం సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, నాయకులు సన్యాసిదేముడు, సత్యం, కేతా వీరన్న, చిన అప్పారావు, మండలంలోని ఇతర పంచాయితీల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్సులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఓటర్ల జాబితాపై ఇంటింటి తనిఖీలు

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం : ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా జూలై 21 నుంచి నెల రోజుల పాటు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల జాబితా తనిఖీ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఎస్ తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటర్ల జాబితాల తనిఖీ చేపడతారని, ఈ కార్యక్రమంలో పూర్తి సమాచారం అందించడం ద్వారా స్వచ్ఛమైన, తప్పొప్పులకు తావులేని ఓటర్ల జాబితా రూపొందించడానికి ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామ, వార్డు కార్యదర్శుల సహకారంతో సరైన డోర్ నంబర్ లు కేటాయింపు, వందేళ్ల కు పైబడి వయస్సు కలిగిన వారిని గుర్తించడం తదితర అంశాలపై ఇంటింటి సర్వే లో చర్యలు చేపడతారని పేర్కొన్నారు. బూత్ స్థాయిలో బి.ఎల్.ఓ.తో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను ఇంటింటి తనిఖీల్లో పాల్గొనేలా చేయవచ్చని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1848 మంది బూత్ స్థాయి అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారనీ కలెక్టర్ తెలిపారు.

లచ్చయ్యపేటలో జగనన్న సురక్షలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-సీతానగరం: అన్నివర్గాల కుటుంబ సభ్యుల అవసరాలను గుర్తించి వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మేలు చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు.గురువారం మండలంలో లచ్చయ్యపేట గ్రామసచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమములో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు .జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా అర్జీపెట్టుకున్న అర్హులకు మంజూరు కాబడిన 11రకాల సేవలకు చెందిన ధృవీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్జీదారులకు అందజేసారు. కులధృవీకరణ, ఆదాయ, జనన, కుటుంబ, మరణ ధృవీకరణ, కొత్త రైస్ కార్డులు, వివాహ ధృవీకరణ పత్రాల మొత్తం 461 అందజేశారు. స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ను ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, స్థానిక సర్పంచ్ చింతాడ కృష్ణ, ఎంపీటీసీ అక్కపోలు సింహాచలం, ఎంపిడిఓ ప్రసాద్, ఆర్ ఐ శ్రీనివాసరావు, ఎంఈఓ సూరిదేముడు, వెలుగు ఏపిఎం శ్రీరాములు నాయుడు, హౌసింగ్ ఏఈ జానకీరామ్, మండల నాయకులు అంబటి కృష్ణ మూర్తి, పోల ఈశ్వర నారాయణ, ఆర్వీ పార్థ సారథి, ఎం రామకృష్ణ, మర్రాపు ధనుంజయ, నారాయణరావు, కురమాన శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు బురిడీ సూర్యనారాయణ, స్టేట్ డైరెక్టర్ ఎస్ తిరుపతి రావు, శ్రీకాంత్, సచివాలయం సెక్రటరీ మురళి,ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు సర్వే పారదర్శకంగా జరగాలి : పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: మండలంలో 53 పంచాయతీలలోఓటర్ల సర్వే పక్కాగా, పారదర్శకంగా జరగాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం మండలంలోని జి.గుమ్మడ, దబర గ్రామాల్లో జరుగుతున్న ఓటరు సర్వేను పరిశీలించారు. ఈ సంధర్భంగా పీవో మాట్లాడుతూ ఓట్లను తొలగించేటప్పుడు జాగ్రత్తగా అన్నీ పరిశీలించి తొలగించాలని అన్నారు. సర్వేలో కేవలం బిఎల్ఓలు మాత్రమే పాల్గొవాలని అన్నారు. వాలంటీర్ల ప్రమేయం ఉండకూడదని అన్నారు. సర్వే చేసిన నివేదికలను ప్రతీరోజు తహసీల్దార్ కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ రోగాలకు ఆయుర్వేద వైద్యంతో చక్కటి ఫలితాలు

బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి

విశాలాంధ్ర-బెలగాం : సీజనల్ గా వచ్చే రోగాలకు ఆయుర్వేద వైద్యంతో చక్కని ఫలితాలు ఉంటాయని బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఈ మేరకు సీతానగరం మండలం నిడగల్లు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలు అనారోగ్య సమస్యలతో వచ్చిన వారికి తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, ఆయాసం, మలబద్ధకం, వాత సమస్యలు, జీర్ణ కోశ సంబంధిత సమస్యలకు మందులు అందజేశారు. ఆయుర్వేద వైద్యంతో కలిగే ఉపయోగాలు ప్రజలకు ఆమె వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు ఈ మందులు మంచి ఉపశమనాన్ని కలిగిస్తాయని అన్నారు. అనంతరం ఆమె స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించి, రోగ నిరోధకశక్తిని వృద్ధి చేయడంలో తోడ్పడుతుందని అన్నారు. మన ఇంటి పరిసరాల్లోనే లభించే ఆయుర్వేద లక్షణాలు ఉన్న మొక్కలను, వాటి ఉపయోగాలను డాక్టర్ హేమాక్షి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పద్మ, రూప, నాగరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుండి ఇంటింటికి ఓటరు ధృవీకరణ

కలెక్టర్ నిషాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఇంటింటికి ఓటరు ధృవీకరణ కార్యక్రమం నేటి (ఈనెల 21)నుండి జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా పునశ్చరణపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఓటరు ధృవీకరణను కుటుంబ పెద్ద నుండి జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో రెండు దశలు ఉన్నాయని, రివిజన్ వ్యవధిలో బి.ఎల్.ఓ లతో పాటు ప్రతి పోలింగ్ స్టేషన్ కు బూత్ లెవల్ ఏజెంట్ ని నియమించాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలను ఆయన అన్నారు. 10 కంటే ఎక్కువ ఫారాలను బి.ఎల్.ఓకు సమర్పించకూడదనే షరతులకు లోబడి భారత ఎన్నికల సంఘం బూత్ లెవల్ ఏజెంట్లను అనుమతించిందని ఆయన చెప్పారు. బూత్‌లెవల్ ఏజెంట్లు సమర్పించిన దరఖాస్తులు అన్నింటికీ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. డూప్లికేట్ ఎంట్రీలు, చనిపోయిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్ళిన ఓటర్ల వివరాలు పరిశీలన, ఓటర్ల జాబితాలో సవరణలు ఉంటే వాటిని గుర్తించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. 2023 జూలై 21 నుండి ఆగస్టు 21వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులతో ఇంటింటా ఓటరు వివరాల విచారణ జరుగుతుందని అన్నారు. ఆగస్టు 22 నుండి సెప్టెంబరు 29 వరకు ఓటరు కార్డుపై ఫోటో మిస్ మేచింగ్, క్లారిటీ లేకపోవడం, పోలింగ్ కేంద్రాల మార్పు వంటి అంశాలను పరిశీలించడం జరుగుతుందని ఆయన వివరించారు. సమగ్ర ముసాయిదా జాబిత సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 16వ తేదీ వరకు జరుగుతుందని ఆయన చెప్పారు. ముసాయిదా జాబిత అక్టోబరు 27న ప్రచురించడం జరుగుతుందని, అక్టోబరు 17 నుండి నవంబరు 30 వరకు అభ్యంతరాలు, క్లైమ్ లు సమర్పించవచ్చు అని ఆయన అన్నారు. అభ్యంతరాలు, క్లైమ్ లు డిసెంబరు 26 నాటికి పరిష్కరించడం జరుగుతుందన్నారు. తుది ఓటరు జాబితాను 2024 జనవరి 5న ప్రచురించడం జరుగుతుందని చెప్పారు. ప్రీ-రివిజన్ కార్యకలాపాల సమయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతి బుధవారం, ఓటరు నమోదు అధికారులు ప్రతి మంగళవారం రాజకీయ పార్టీలతో వారానికోసారి సమావేశాలు నిర్వహిస్తారని ఆయన చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

లక్ష్మీసాగరం చెరువు గండి పూడ్చివేత.....

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలం లో కూర్మరాజుపేట గ్రామంలో ఉన్న లక్ష్మీసాగరం చెరువుకు ఓ భూస్వామి తమ స్వార్థం కోసం గండి కొట్టిన సంఘటన గతనెల చోటుచేసుకుంది.దీనితో చెరువు కింద ఉన్న ఆయకట్టు రైతులు,డిప్యూటీ సిఎం రాజన్నదొరకు,ఇరిగేషన్ అధికారులకు పిర్యాదు చేశారు.సమస్య పరిష్కరించడంలో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంతో డిప్యూటీ సిఎం అధికారులపై మండిపడ్డారు.దీనితో గురువారం ఇరిగేషన్ డిఈ శ్రీనివాసరావు, విఆర్‌యస్ డిఈ సురేష్, ఎఈ షేక్ అలీ,బి.తిరుపతి రావు లు చెరువు చప్టాకి భూస్వామి కొట్టిన గండిని పరిశీలించారు.గండి కొట్టిన భూస్వామి గోపిరాజు తో ,ఆయకట్టు రైతులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు.చెరువు చప్టా నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. భూస్వామి గండి కొట్టి ఏర్పాటు చేసు కున్న కాలువను పూడ్చారు. పట్నాయకుని చెరువు మిగులు జలాలు లక్ష్మీసాగరం చెరువులో చేరడం వలన చెరువు సామర్థ్యానికి మించి నీరు చేరుతుందన్నారు.భూస్వామి పామాయిల్ తోట మునిగిపోకుండా ఉండేందుకు అవసరమైన గట్టు నిర్మాణం ఉపాధిహామీ పనులలో చేపట్టేందుకు ప్రతిపాదిస్తామని హామీ ఇచ్చారు.డిప్యూటీ సిఎం రాజన్నదొర ఆదేశాలతో ఆయకట్టు రైతుల సమస్యను పరిష్కరించిదానికి ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవడం పై ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి

టిఐఓ డా. జగన్మోహన్‌రావు

విశాలాంధ్ర-కొమరాడ: విద్యార్థులకు, ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూ అలాగే సీజనల్ గా వచ్చే వ్యాధులపట్ల విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉన్నదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. గురువారం విక్రంపురం పంచాయతీలో ఉన్న జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించార జిల్లా ఇమ్యూనిటీ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎవరికైనా ఎటువంటి అనారోగ్య లక్షణాలతో ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేశారు. పలువురు విద్యార్థులు ఆరోగ్యం పరంగా అడిగిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు. వైద్య సిబ్బంది ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయించడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయ సిబ్బంది తో మాట్లాడి సీజనల్ గా వచ్చే రోగాలు విద్యార్థుల్లో గుర్తిస్తే వెంటనే వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థు లకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం స్థానిక వెల్నెస్ కేంద్రంలో నిర్వహించిన డా.వైఎస్ ఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ సిహెచ్ రాజబాబు చేపట్టిన కంటి తనిఖీలను పరిశీలించారు. ప్రస్తుతం ప్రబలుతున్న కండ్లకలక వైరస్ పై నమోదవుతున్న కేసులు, వాటి చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు అలాగే డిఐఒ జగన్మోహన రావు గ్రామంలో కొంతమందికి కళ్ళు తనిఖీ నిర్వహించారు అయితే వ్యాప్తి ఎక్కువ జరగకుండా ఉండాలంటే కండ్ల కలక సోకిన వారు రక్షణ కళ్లజోళ్లు వాడాలని, జనావాసాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. కార్యక్రమంలో హెచ్ఎం. వెంకటనాయుడు, సూపర్ వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది ప్రమీల, అనూష ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు.

ట్రైకార్ రుణాలు చెల్లించాలి..

ట్రైకార్ జనరల్ మేనేజర్ మణికుమార్

విశాలాంధ్ర-కురుపాం: గతంలో ట్రైకార్ రుణాలు తీసుకున్న గిరిజన లబ్ధిదారులు సకాలంలో చెల్లించాలని లేని పక్షంలో పెనాల్టీ తో రికవరీ చేయటం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ రాష్ట్ర ట్రైకార్ జనరల్ మేనేజర్ మనికుమార్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో ట్రైకార్ రుణాలు తీసుకున్న లబ్ధిదారులతో సమీక్ష నిర్వహించారు. వాహనాలు నడుపుతున్న తీరు ,ఆదాయం అడిగి తెలుసుకున్నారు. ఋణాలు తీసుకుని సకాలంలో చెల్లింపు చేస్తే మరింత మంది కి ఇచ్చేందుకు ప్రభుత్వం ,బ్యాంకు లు ముందుకు వస్తాయని లేకుంటే కొత్త వారికి ఇచ్చేందుకు అయిష్టత వ్యక్తం చేస్తాయని గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జోనల్ మేనేజర్ కృష్ణ వేణి, ఐటిడిఏ ఏపిఓ సురేష్ కుమార్, ఏ.టి.డబ్ల్యు.ఓ చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రమైన ఓటరు జాబితా తయారీ కి సహకరించాలి

సబ్ కలెక్టర్ నూరుల్ కమర్

విశాలాంధ్ర-కురుపాం: కురు పాం నియోజకవర్గంలో సమగ్ర మైన ఓటరు జాబితా తయారీ కి రాజకీయ పార్టీలు సహకరిం చాలనీ, సకాలంలో అభ్యంతరాలు, తొల గింపులు, చేర్పులకు ధరఖాస్తు చేసుకునే ప్రజల్ని చైతన్య పరచాలని పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్ సూచించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీలు తో ఓటరు జాబితా ప్యూరిఫికేషన్ పై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ఇంటింటికి వెళ్లి బిఎల్వో లు సమగ్రమైన సమాచారం సేకరణ జరుగుతుందని తప్పులు ,మృతి చెందిన ,లేక బదిలీలు పై వెళ్లి పోయిన వివరాలు అందజేయాలని కోరారు. అలాగే అర్హులైన కొత్త వారు ఓటు హక్కును పొందేలా ఫారం 60 సమర్పించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ కల్పించిన సదావకాశం అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంప్లాయీ గ్రీవెన్స్ డే : కలెక్టర్

విశాలాంధ్ర-బెలగాం : ఎంప్లాయి గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు వ్యక్తిగత ఫిర్యాదులతో సహా ఏ రకమైన ఫిర్యాదులనైనా సమర్పించవచ్చని, ఫిర్యాదులు జగనన్నకు చెబుదాం పోర్టల్లో ప్రత్యేక ఐడిలతో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

చారిత్రాత్మక నిర్ణయం జగనన్న సురక్ష పథకం

డిప్యూటీ సీఎం పీడికి రాజన్నదొర

విశాలాంధ్ర-పాచిపెంట : రాష్ట్రంలో అమలవుతున్న జగనన్న సురక్ష చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం మరియు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు పీడికి రాజన్న దొర అన్నారు మండలంలో గల పాంచాలి గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అర్హత ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలు అందజేసేందుకు వినూత్నంగా జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హత ఉండి ఇంకా పథకాలే అందని వారికి పథకాల అందించేందుకే జగనన్న సురక్ష పథకం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. మునుపెన్నడూ ఏ ప్రభుత్వము చేయని సంక్షేమ పథకాల అమలతో పాటు పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా వినూత్నంగా ఈ సురక్ష కార్యక్రమం అమలు చేసి దేశంలోనే ఉత్తమ ముఖ్యమంత్రిగా కొనియాడుతున్నారని అన్నారు అర్హత ఉండి పథకాలు అందకపోతే వెంటనే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది మీ ఇంటికి వచ్చి మీ వివరాలు తీసుకొని అర్హత ఉంటే వెంటనే పథకం అందించడం జరుగుతున్నది అన్నదే ఈ జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అర్హత ఉన్నవారికి ఎంపిక చేసే 447 సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు అలాగే ఒక పాంచాలి గ్రామంలోని 200319 మందికి పెన్షన్లకు 21 33 లక్షలు అందించడం జరుగుతుందని తెలిపారు ఒడిస్సా ల 500 తమిళనాడులో 1000 బెంగళూరు లో రూ.400లు అందిస్తుంటే జగన్ ప్రభుత్వం నేలకి 2750 రూపాయల అందించి ఫ్యాన్సన్ డబ్బులను మీ ఇంటికి తీసుకువచ్చి ఇచ్చే విధంగా వాలంటీర్లను నియామకం చేశారని అన్నారు. పథకాలు మారుమూల ప్రాంత గిరిజనులకు సైతం అందుతున్నాయా లేదా అని మంత్రులను మీ ఇంటికి పంపించి తెలుసుకునేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్య కార్యక్రమం నిర్వహించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని కొనియాడారు ప్రతి ఒక్కరికి పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి పదేపదే ఆలోచన చేస్తున్నారని ఆయన అన్నారు సంక్షేమ పథకాలు అందించడంలో ఆయనకు ఎవరు సాటి లేరని సంక్షేమ సారదని కొనియాడారు. మతాలకు కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా పథకాల అందజేయడమే జగన్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రమీల వైస్ ఎంపీపీ రవీంద్ర వైసీపీ నాయకులు పాచిపెంట వీరం నాయుడు జేసీసీ కన్వీనర్ తట్టికాయలు గౌరీశ్వరరావు వైస్ ఎంపీపీ గొరిపిల్లి రవీంద్ర నాయకులు కొలువలపల్లి పెద్దబాబు సేనాపతి నారాయణరావు తాసిల్దార్ రాజశేఖర్ వాలంటీర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన హక్కుల్ని కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిన్నం నాయుడు

విశాలాంధ్ర-కురుపాం : స్వార్ధ రాజకీయాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులు, చట్టాలను కాలరాస్తున్నాయని ఏపి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. చిన్నంనాయుడు అన్నారు. కురుపాం లో గిరిజన సంఘం 7వ మహా సభలు రెండు రోజులపాటు నిర్వహిస్తున్నారు. మొదట రోజు మహాసభల సందర్భంగా రావాడ కూడలి నుంచి కురుపాం ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన హక్కులు చట్టాలను పాలకవర్గాలు పూర్తిగా రక్షణ లేకుండా చేస్తున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పాలన సాగిస్తుందని అన్నారు.ఆదాని, అంబానీ కార్పొరేట్ వ్యక్తులకు టూరిజం పేరుతో 23 విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చిందన్నారు. కంపెనీల పేరుతో అనుమతులు ఇస్తూ అడవి నుంచి గిరిజనులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని అన్నారు. ఇదే జరిగితే తరతరాల నుంచి అడవిని నమ్ముకుని బ్రతుకుతున్న గిరిజనులు దూరం కాకతప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న పార్టీలన్ని మోడీకి భజన చేస్తున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో ఏపి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరాపు అప్పలరాజు, కార్యదర్శి మండంగి శ్రీనివాసరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మండంగి రమణ వివిధ మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

నిడగల్లులో ఉచిత వైద్యశిభిరం

విశాలాంధ్ర-సీతానగరం: బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి తెర్లి హేమాక్షి ఆధ్వర్యంలో నిడగల్లు గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంను గురువారం నిర్వహించారు. గ్రామంలో పలువురుకి తనిఖీలు నిర్వహించారు. జలుబు, దగ్గు, ఆయాసం, మలబద్ధకం, వాతవ్యాధులు, జీర్ణసంబంధిత వ్యాధులుకు మందులు ఇవ్వడం జరిగిందన్నారు. నిడగల్లులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, అక్కడ విధ్యార్థులకు తనిఖీలు నిర్వహించి సీజనల్ వ్యాధులకి సంబంధించిన మందులు అందజేసారు.వర్షాకాలంలో వచ్చే వ్యాధులకు చుట్టూ పరిసరాలలో లభించే మొక్కలు, వాటి ఉపయోగాలు గురించి వివరించారు. యోగా గూర్చి అవగాహణ కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,ఆయుర్వేద వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

మండలంలో విస్తరిస్తున్న గులి రాగి : ఏవో తిరుపతిరావు

విశాలాంధ్ర-పాచిపెంట : గత సంవత్సరం రబీ సీజన్లో ఒక్క ఎకరంతో మొదలైన గులి చోడి పద్ధతి ఈ సంవత్సరం సుమారు 30మంది రైతులతో 22 ఎకరాలు వరకు విస్తరించబోతుంది అని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు .మంచాడ వలస గ్రామంలో రైతు చీమల జగన్నాథం తో అర ఎకరా పొలంలో చోడి పంటను గులి పద్ధతిలో నాటించారు. ఈ పద్ధతిలో దిగుబడులు రెట్టింపు అవుతాయని కాబట్టి చోడిపంట పండించే రైతులందరూ గులి పద్ధతిలో సాగు చేయడం మేలని తెలిపారు. ఈ పద్ధతిలో నారుమడిని ఎత్తుగా పోసుకోవాలి అరకిలో విత్తనం ఒక ఎకరానికి సరిపోతుందన్నారు. ఎత్తైన నారుమడి తయారు చేసినప్పుడు 200 కిలోల బాగా చివికెన పశువుల గెత్తము లేదా ఘన జీవామృతాన్ని కలుపుకుని నారు పోసుకోవాలని తెలిపారు. అనంతరం 12 నుండి 18 రోజులు వయసున్న నారును ఒక్కొక్క మొనను అడుగు లేదా అడుగున్నర దూరంలో నాటుకోవాలి ప్రతి పది రోజులకు ఒకసారి 200 లీటర్ల చొప్పున మూడు లేదా నాలుగు సార్లు ద్రవ జీవామృతాన్ని పారించాలి 15 రోజులు మరియు 30 రోజులలో సైకిల్ వీడర్ సహాయంతో అంతర కృషి చేయాలి 20 మరియు 30 రోజుల వయసులో పంట మీద నుండి ఒక చక్కని లాగాలి దీనివలన మొదలులో కదలిక బాగా వచ్చి పిలకల సంఖ్య బాగా పెరుగుతుంది తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి వచ్చే ఈ పద్ధతిని రైతులందరూ పాటించాలని వ్యవసాయ అధికారి కోరారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ మోహన్ రావు ఏపీ సీఎం ఎఫ్ సి ఆర్ పి బాలకృష్ణ ఐ సి ఆర్ పి విజయ్ పాల్గొన్నారు.

రెండో రోజు వీఆర్ఏల నిరసన

విశాలాంధ్ర-సీతానగరం: గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యాలయంవద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సిటు మండల కార్యదర్శి జి. వెంకట రమణ మాట్లాడుతూ విఆర్ఏలకు ఎన్నికల ముందు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.డిఎ రికవరీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని, డిఎతో కూడిన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా నియమించాలని డిమాండు చేశారు. అందరికీ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ వీఆర్ఏలకు వర్తింపజేయాలని, 65 ఏళ్లు దాటి చనిపోయిన వీఆర్ఏ కుటుంబంలో కాంపా సినేట్ కింద ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వడ్డి సూరయ్య, బి జోగులు, వీఆర్ఏలు తోట నాగయ్య లక్ష్మ, చిట్టెమ్మ,సింహాచలం పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: అన్ని వర్గాల కుటుంబ సభ్యుల అవసరాలను గుర్తించి వారికి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా మేలు చేకూర్చడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమనితహశీల్దార్ ఎన్వీ రమణ, ఈఓపి ఆర్డీ వర్మలు తెలిపారు.గురువారం మండలంలో లక్ష్మీపురం గ్రామసచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమము జరిగింది..జగనన్న సురక్ష క్యాంప్ ద్వారా అర్జీ పెట్టుకున్న అర్హులకు మంజూరు కాబడిన 11రకాల సేవలకు చెందిన ధృవీకరణ పత్రాలను ఎంపిపి ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, జెడ్పీటీసీ బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అర్జీదారులకు అందజేసారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సత్యవతి , రాధాకృష్ణ, ఎంపీటీసీ,తహశీల్దార్ ఎన్వీ రమణ, ఈఓ పిఆర్డీ వర్మ,ఎంఈఓ-2 మువ్వల వెంకట రమణ, ఆర్ డబ్ల్యు ఎస్ జేఈ పవన్,సచివాలయం సెక్రటరీ వెంకట నాయుడు,ఉద్యోగులు, వాలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు,నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి గుమ్మంలోకి జగనన్న సురక్ష : ఎమ్మెల్యే కడుబండి

దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా గడప వద్దకే పాలన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ప్రతి గుమ్మంలోకి జగనన్న సురక్ష కార్యక్రమం వలన జరుగుతున్న లబ్ది ప్రజలకు చేరుతోంది. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా గడప వద్దకే పాలన అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గుర్తు చేశారు. మండలంలోని బొడ్డవర, దారపర్తి సచివాలయాల పరిధిలో గురువారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' శిబిరాలను ఎమ్మెల్యే సందర్శించి లబ్దిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ది అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని వెల్లడించారు. ఇప్పటికే రాష్ట్రంలో శాచ్యురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేసిన జగనన్న ప్రభుత్వం అర్హులై ఉండి ఏ ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ జల్లెడ పదుతోందని తెలిపారు. ఇప్పటికే జగనన్న సురక్ష ద్వారా 53లక్షల మందికి లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ఇక జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హెూల్డ్ డివిజన్, ఇంకమ్, మ్యుటేషన్లు వంటి 11 రకాల ధ్రువీకరణపత్రాలు ఫీజు లేకుండా వాటిని అందజేస్తున్నట్లు చెప్పారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా.. లంచాలకు, వివక్షకు తావు లేకుండా నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలేమైనా ఉంటే తెలుసు కుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం ఈ 'జగనన్న సురక్ష' అని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు కేతి వీరన్న, బొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనా, మాజీ సర్పంచ్ సాంబరాజు, సత్యం,దేముడు,దారపర్తి సర్పంచ్ సన్యాసి రావు, ఎర్రయ్య, రాజేశ్వరి,పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పాలమరశెట్టి రామకృష్ణ, వెంకటరమణపేట సర్పంచ్ ఎం.శివకోటి పి.జగదీష్, ఎస్ కోట ఎంపీటీసీ కదారి అప్పయ్య, నేతేటి శివ, మోపాడ కోటి, ఒబ్బిన బంగారు నాయుడు, ఉల్లి శంకర్రావు, మామిడి శంకర్, ఈశ్వర అప్పలనాయుడు, ఎస్.గణేష్, వై. అప్పారావు, సచివాలయం సిబ్బంది, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎస్.కోట హౌసింగ్ లేఔట్‌కి రూ.2.50 కోట్లతో ఇంటింటి కుళాయిలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పుణ్యగిరి రోడ్డులో ఉన్న హౌసింగ్ లేఔటుకి రూ.2.50కోట్ల నిధులతో ఇంటింటి కుళాయిలను ప్రతిపాదించినట్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ ఉమాశంకర్ తెలిపారు. ఎస్.కోట లోని హౌసింగ్ లేఔటుని ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ ఉమాశంకర్, అధికారులు రాజన్, గోవిందరావు, ఏఈ సత్య కిషోర్ తదితరులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్.ఈ మాట్లాడుతూ ఎస్.కోట హౌసింగ్ లేఔట్ లో ఇంటింటి కుళాయిల ఏర్పాటుకు గాను త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలవుతుందని వెల్లడించారు. ఇక ఎస్.కోట పట్టణంలో ఇంటింటి కుళాయిలు ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎస్.ఈ ఉమాశంకర్ వివరించారు. ..

జిల్లాలో నేడు 212 మందికి రూ.50.88 లక్షలు ఆర్థిక సహాయం విడుదల

విశాలాంధ్ర-పార్వతీపురం: వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం పథకం క్రింద చేనేత వృత్తికారులకు ఆర్థిక సహాయ కార్యక్రమం శుక్రవారం జరుగుతుందని జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి ఐ.ధర్మారావు తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వై.ఎస్.ఆర్ నేతన్న నేస్తం పథకంను తిరుపతి జిల్లా వెంకటగిరిలో శుక్రవారం ప్రారంభిస్తున్నారని ఆయన చెప్పారు. ఐదవ విడత కార్యక్రమంలో జిల్లాలో 212 మంది రూ.24 వేలు చొప్పున మొత్తం రూ.50.88 లక్షలు ఆర్థిక సహాయం పొందనున్నారని ఆయన అన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మి నరసింహా స్వామి పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరంలోగల శ్రీలక్ష్మి నరసింహాస్వామి ఆలయంలో ప్రతీ గురువారం జరుగుతున్న ముడుపుల పూజలకు పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారు జామున నాలుగున్నరగంటల నుండి శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామాను జాచార్యులు పూజలను నిర్వహిస్తారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందనతో పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. ఇక్కడ సువర్ణ ముఖీనదీతీరప్రాంతం కావడంతో భక్తులకు ఆహ్లాద కరమైన వాతావరణం ఉండటం గమనార్హం.

పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్ ఛార్జీలు పెంచాలి

ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్, తహశీల్దార్ కి వినతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలు పెంచాలని ఎస్.ఎఫ్.ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించి తహశీల్దార్ శ్రీనివాస రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు వి.చిన్నబాబు మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి చదువుకోడానికి, నివాసం ఉండటానికి ఉపయోగపడిన సంక్షేమ హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. హాస్టల్ విద్యార్థులకు సరైన పౌష్టిక ఆహారం అందక అనారోగ్యానికి కారణం అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాలు ప్రస్తుతం బయట పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచకుండా, కేటాయించాల్సిన నిధులు అందించడం లేదన్నారు. మరో పక్క హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు ప్రభుత్వం అందించాల్సిన నోట్ బుక్స్, కిట్లు, దోమ తెరలు, దుప్పట్లు వంటివి అందించడం లేదని ఆరోపించారు. హాస్టళ్లలో పర్మినెంట్ వర్కర్లు, వార్డెన్లు, సరైన బిల్డింగ్ సదుపాయం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఏదైనా అనారోగ్య సమస్య వస్తే చూసేందుకు వైద్య సిబ్బంది కూడా లేరని, ఇలా అయితే విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. దీనివలన విద్యార్థులు చదువుకు దూరం అవుతారని కాబట్టి తక్షణమే సంక్షేమ హాస్టల్స్ లో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కారం చేసి, సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు న్యాయం చెయ్యాలని కోరారు. లేని పక్షాన విద్యార్థులను అందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దానికి ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు భాధ్యత వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కే.రమేష్, మండల సహాయ కార్యదర్శి మనోజ్, ఉపాధ్యక్షుడు రాము, నాయకులు చైతన్య, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో పొలంబడి నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలో మండల వ్యవసాయాధికారి ఎస్.అవినాష్ అధ్యక్షతన డా. వై.ఎస్. ఆర్ పొలంబడి కార్యక్రమంను వెంకటపురం గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రసాయనిక ఎరువులను తగ్గించటంతోపాటు నేల ఆరోగ్యం కాపాడటంలో పచ్చిరొట్ట ఎరువులు కీలకమైన పాత్ర పోషిస్తాయన్నారు. ఖరీఫ్ పంట కాలానికి ముందే జీలుగ, జనుము, పిల్లిపెసర వంటి పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయటం వల్ల భూసారం పెరుగుతుందని ,పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియదున్నటం ద్వారా భూమి క్షారత్వం తగ్గుతుందన్నారు. దాని వల్ల ముందుగా ఏర్పడిన చౌడు సమస్యను తగ్గించుకోవచ్చని ,భౌతిక లక్షణాలు మెరుగవుతాయని,భూమిలో నీటిని నిలుపుకొనే సామర్థ్యంతో పాటుగా గాలి కదలిక కూడా మెరుగవుతుందని తెలిపారు.వరి సాగులో నారుమడి యాజమాన్యం చాలా కీలకమని, మడి తయారు చేసుకోవడం, విత్తనశుద్ధి, తెగుళ్ల నివారణ జాగ్రత్తలు తీసుకుంటే నారు ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు.నారు మడి పెంపకంపై రైతులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వరి నారు మడి వేయాలనుకుంటే ముందుగా వేసవికాలంలోనే లోతు దుక్కులు చేసుకోవాలని, నారుమడిని 12 రోజుల వ్యవధిలో మూడు దఫాలు దమ్ము చేసి చదును చేయాలని,నారుమడి లో నీటిని పెట్టేందుకు, నారుమడి నుంచి నీటిని బయటకు పంపించేందుకు కాలువలు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. కంది విత్తనాలు గట్లపై వేసుకుని అధిక ఆదాయం పొందే విధంగాలా ప్రభుత్వం నుంచి ఉచితంగానే అందిస్తున్నామన్నారు. రైతుభరోసా కేంద్రం నుంచి రైతులందరూ కంది విత్తనాలు తీసుకోవాలని చెప్పారు. చేలల్లో గట్ల వెంబడి కంది నాటితే వరికి హాని కల్గించే శత్రు పురుగులైన ఆకుముడత, కాండం తొలుచు పురుగులు, సుడిదోమను నివారించవచ్చని, రైతుకు మిత్రులైన సాలీడు, తూనీగ, అక్షింతల పురుగులు కంది మొక్కలపై నివాసం ఉంటాయని ,ఇవి శత్రు పురుగులను నాశనం చేసి పంటను రక్షించేందుకు ఉపయోగపడతాయని తెలియచేశారు.అదేవిధంగా ఈకార్యక్రమంలో ప్రి-బ్యాలెట్ బాక్స్ పద్ధతి నిర్వహించటం జరిగింది .ఈపద్ధతి ద్వారా రైతులు మిత్ర, శత్రు పురుగుల మీద ఎంత వరకు అవగాహన కలిగి ఉన్నారన్నది తెలుసుకోవటం జరిగింది.అదే విదంగా ఆ పురుగుల యొక్క లాభ , నష్టాలు గూర్చి వివరిస్తూ వాటి ద్వారా ఏ విధంగా ఖర్చు తగ్గిస్తూ అధిక ఆదాయం పెంచుకోవచ్చని తెలియచేయటం జరిగింది. రైతులందరితో కలిసి బృంద విన్యాసాలు చేయించటం జరిగింది. కార్యక్రమంలో విఏఏ, పొలంబడి రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర-బెలగాం: బ్యాంక్ ఆఫ్ బరోడా 116వ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం పార్వతీపురం బ్రాంచిలో బ్రాంచి మేనేజర్ కె. భానుప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ బంగారు వ్యాపారవేత్త ఇందుపూరు గోపాలరావు బ్యాంకు సిబ్బందితో కలసి బ్యాంకు ఫౌండర్ సాయాజిరావు గైక్వాడ్-3 చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 116 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్వతీపురం బ్రాంచి మేనేజర్ భానుప్రతాప్ మాట్లాడుతూ తమ బ్యాంకు దేశంలోనే రెండో అతిపెద్ద బ్యాంక్‌గా అవతరించిందని ఎల్లవేళలా వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ 115 సంవత్సరాలు పూర్తి చేసుకుని 116 వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందని దానికి సహకరించిన వినియోగదారులకు మద్దతుదారులకు తమ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా పనిచేస్తామని అన్నారు. ఈసందర్భంగా బ్యాంకు ఖాతాదారులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు బివి నానాజి, నవ్య, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ కోట్ల తన సొంత నిధులతో రోడ్డు మరమ్మతులు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రోడ్లు అభివృద్ధికి నిధులు అధికారులు ప్రభుత్వం కేటాయించాల్సి ఉంది. మండలంలో ప్రధాన రోడ్డు అయినా బైరిపురం చిన బంటుపల్లి రోడ్లు గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. అటువంటిది ఓ ప్రజాప్రతినిధి అయినా మాజీ జెడ్పిటిసి కోట్ల వెంకట్రావు రోడ్డు మరమ్మతుల కోసం తన సొంత డబ్బులతో మూడు సార్లు వేయడం జరిగింది. అదేవిధంగా ఆయన శ్రద్ధ చూపనిపక్షంలో వాహన చోధకులు, ప్రజలు అనేక ఇక్కట్లకు గురు అయ్యే పరిస్థితి. ఇటువంటి వ్యక్తులు అరుదు. ప్రజా ప్రతినిధులు అంటే దోచుకోవటం దాచుకోవటం పరిపాటిగా మారింది. ఆర్ అండ్ బి రోడ్డు బాగు చేయడం అంటే కష్టతరమే అయినప్పటికీ ఉదార స్వభావంతో రోడ్డు పనులు చేయటం గమనార్హం. రోడ్డు పనులు చేయటం పలువురు నుండి మన్ననలు పొందటం విశేషము. ఇటువంటి ప్రజాప్రతినిధులు ఉండటం అరుదని చెప్పవచ్చు.

పాడి రైతులకు భీమా చెక్కులు అందించిన విశాఖ డెయిరీ

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం పాల ఉత్పత్తి దారుల సహకార సంఘంలో ఇద్దరు పాడిరైతులకు పశు భీమా, ఒకరికి ప్రమాద బీమా చెక్కులను విశాఖ డెయిరీ భోగాపురం రూట్ సూపర్వైజర్ కరెడ్ల వాసుబాబు గురువారం అందజేశారు. భోగాపురం గ్రామానికి చెందిన పాడి రైతుల ఆవులు ప్రమాదవశాత్తు చనిపోవడంతో విశాఖ డైరీ పశు బీమా విభాగం నుంచి పాడి రైతులు ఇమ్మిడిశెట్టి కొండలరావు కు 35వేలు మీసాల లక్ష్మణ రావుకు 40వేలు పశు బీమా చెక్కులు పంపిణీ చేసారు. అలాగే విశాఖ డైరీకి పాలుపోస్తున్న పాడి రైతు బొద్ద ఆదిలక్ష్మి చనిపోవడంతో ఆమె కుటుంబ సభ్యులకు విశాఖ డెయిరీ పాడి రైతుల సంక్షేమ నిధి నుండి లక్ష బీమా మొత్తం అందజేశారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ వాసుబాబు మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి విశాఖ డైరీ పెద్ద పీట వేస్తున్నదన్నారు. పాడి రైతులకు సబ్సిడీ పై పశు దాణా అందిస్తున్నామని, పాడి రైతులకు, అలాగే పాడి పశువులకు బీమా డైరీ కల్పిస్తుందని, అలాగే సంవత్సరానికి ఒకసారి సంక్రాంతికి బోనస్ డైరీ ద్వారా అందిస్తూ పాడి రైతుల ఆర్థిక స్వావలంబన విశాఖ డైరీ చేయూతనిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి రామకృష్ణ, సహాయకుడు బాబురావు, పాడి రైతులు పాల్గొన్నారు.

బంగారు తాడు చోరీచేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం రాజ్ మహల్ లో నివాసం ఉంటున్న అల్లు సరోజినీ ఈ నెల 17న ఫ్లై ఓవర్ బ్రిడ్జి దరిలో సంతోషి మాత ఆలయం దర్శనంకు వెళ్తుండగా గుర్తుతెలియని వ్యక్తి మెడలో సుమారు రెండున్నర తులాలు బంగారు తాడును తెంచుకొని పరార కావడంతో భర్త సహాయంతో అల్లి సరోజిని బొబ్బిలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు సీఐ నాగేశ్వరరావు కేసు నమోదు చేసి చోరీకి పాల్పడిన వ్యక్తి ఆర్థిక కోసం జిల్లా ఎస్పీ దీపికా పాట్లీ పాటిల్ ఆదేశాల మేరకు నిందితులు గాలింపు కోసం మూడు టీములు ఏర్పాటు చేసి ప్రత్యేకంగా వేయడంతో శుక్రవారం పట్టణం రైల్వే స్టేషన్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతూ మహిళ ఎస్సై భాగ్యం మరియు సిబ్బందిని చూసి పారిపోవడంతో వ్యక్తిని అదుపులో తీసుకొని విచారించగా ఈనెల 17న అల్లు సరోజిని మెడలో బంగారు తాడును చోరీకి పాల్పడినట్లు నేరం అంగీకరించడంతో డీఎస్పీ శ్రీధర్, సీఐ నాగేశ్వరరావు, ఎస్సై భాగ్యం సమక్షంలో ఉత్తరప్రదేశ్ లక్నో నివాసిగా సతీష్ గత కొంతకాలంగా ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు ముందు అనుమానితుడు నేరాన్ని అంగీకరించినట్లుగా విలేకరులకు తెలిపారు. చోరీకి పాల్పడిన బంగారు తాడును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు విలేకరులు తెలిపారు. చోరిని చేదించడంలో పట్టణ సీఐ నాగేశ్వరరావు, ఎస్సై భాగ్యం, సిబ్బంది రాంబాబు శ్రీహరి చలపతి పూర్తి సహకారాలు అందించారని వారిని డీఎస్పీ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.

రేషన్ పంపిణీ వాహనాల ద్వారా పాఠ్యపుస్తకాలు చేరవేత

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రేషన్ పంపిణీ వాహనాల ద్వారా క్లస్టర్ వారీగా జాతీయ పాఠ్య పుస్తకాలను పాఠశాలలకు చేరవేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మధుసూదన్ వెల్లడించారు. నెల్లిమర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి గురువారం ఈ పాఠ్య పుస్తకాలను పంపించారు. ఎంఇఓలు విజయ్ కుమార్, సూర్యనారాయణ మూర్తి మాట్లా డుతూ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యయ ప్రయాసలకు లోనుకాకుండా ఉండాలనే ఉద్దేశంతో నేరుగా పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, ఇతర సామాగ్రి అందజేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద్ మూర్తి, సీఆర్పీలు పాల్గొన్నారు.

వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలి



విశాలాంధ్ర-కురుపాం: వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యమ్మల మన్మధరావు డిమాండ్ చేశారు. గురువారం కురుపాం గ్రామ రెవిన్యూ సహాయకుల దీక్షా శిబిరానికి విచ్చేసి కార్యక్రమంను ప్రారంభించారు. వి.ఆర్.ఎ.ల న్యాయపరమైన డిమాండ్లను తీర్చలేదు. పేస్కేల్, కనీసవేతనం 26 వేలు చెలించాలి, నామిని వి.ఆర్.ఎ.లను, వి.ర్. ఎ లు గా గుర్తించాలి . అర్హులైనా వీఆర్ఏ లను (విఆర్ఓ అటెండర్. వాచ్ మాన్, డ్రైవర్)లకు పదోన్నతులు కల్పించాలి. డిఎ తో కూడిన సాలరీని చెల్లించాలి. 65 సంవత్సరాలు దాటి మరణించిన కుటుంబంలో కాంపాసినెట్ కింద ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వచ్చే నెల లో ఆగస్టు 7, 8 తేదీలలో పార్వతీపురం మన్యం కలెక్టరేట్ వద్ద వీఆర్ఏలు భారీగా తరలివచ్చి నిరసనను జయప్రదం చేయాలని కోరారు.

ఏపీ గిరిజన సమాఖ్యరాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర మూడవ మహాసభలు ఈనెల 27 నుండి 30 వరకు కడప జిల్లా రాయచోటి పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలను జిల్లాలో ఉన్నటువంటి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏపి గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మర్రి రమేష్, తాడంగి ఎండు దొర పిలుపునిచ్చారు. గురువారం ఆర్డిఓ ఆఫీస్ వద్ద కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య గిరిజనలు ఎదుర్కొంటున్న సమస్యల పైన గిరిజన హక్కుల కోసం పాలకపక్షాలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని. అటవీ హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలయ్యే విధంగా అధికారులు దృష్టివారించాలని. అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములు లలో వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పోడు పట్టాలు మంజూరు చేయాలని. గిరిజనులపై అటవీ శాఖ అధికారులు అవలంబిస్తున్న నిరంకుశ విధానాలకు స్వస్తి పలకాలని గిరిజనులపై పెట్టిన తప్పుడు కేసులను ఎత్తివేయాలని గిరిజన గ్రామాలకు మంచినీరు కరెంటు రోడ్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని. గిరిజనుల భూములను లీజు పేరుతో అనుభవిస్తున్న భూస్వాములపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పచ్చని కొండ ప్రాంతాల్లో గ్రానైట్ తవ్వకాలు క్వారీలు పేరుతో అటవీ భూములను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు . గిరిజన ప్రజానీకం పండిస్తున్న పంటలకు మద్దతు ధర లభించగా దళారుల చేతుల్లో పెట్టి తీవ్రంగా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య నిర్వహించబోయే పోరాటాలకు ఈ రాష్ట్ర మహాసభలే వేదిక కాబోతున్నాయని కావున జిల్లాలో ఉన్న గిరిజనులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే ఈ యొక్క మహాసభలకు హార్దిక ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చోడిపల్లి టింగు. సిహెచ్ వేణు. కొండగొర్రి జై రావు. జీర తదితరులు పాల్గొన్నారు.

నేడు మెట్ట మగ్గూరు లో ఉచిత మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర-వంగర: శుక్రవారం మెట్ట మగ్గూరు గ్రామంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు అర్ ఎంపీ డాక్టర్ ఉగిరి ముత్యాల రావు,పి అర్ వో కన్నా రావు తెలిపారు.ర ఉదయం 10 గంటలకు మెట్టమగ్గూరు లో డాక్టర్ ముత్యాలరావు క్లినిక్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. జెమ్స్ హాస్పిటల్ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ బలగ శిరీష అందుబాటులో ఉంటారని, అందుబాటులో ఉన్నటువంటి గ్రామాల ప్రజలకు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కో రారు.ఉచిత వైద్యసేవలువినియోగించుకోవాలన్నారు.

సురక్ష కార్యక్రమం ద్వారా 880 ధృవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా లబ్ధిదారులకు 880 ధృవపత్రాలు జారీచేసినట్లు చైర్‌పర్సన్ బంగారు సరోజిని తెలిపారు. నగర పంచాయతీ పరిధి మొయిద జంక్షన్ లోని సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ సచివాలయాల ద్వారా 11 రకాల ధృవపత్రాలను ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడానికే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ చిక్కాల సాంబశివరావు, కమిషనర్ పి బాలాజీ ప్రసాద్, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కార్పొరేషన్ డైరెక్టర్లు జనా ప్రసాద్, నౌపాడ శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ మజ్జి తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులపై అప్రమత్తం

నియోజకవర్గ ఇన్చార్జి తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు ఓటరు జాబితా ఇంటింటికి ధర్యాప్తులో తెలుగు దేశం పార్టీ నాయకులు దగ్గరుండి లోపాలు ,తప్పులు ఎత్తి చూపాలని కురుపాం నియోజకవర్గ ఇన్చార్జి తోయక. జగదీశ్వరి కోరారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన కార్యకర్తలుఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21 నుంచి ఓటర్ల తనిఖీ కార్యక్రమానికి ప్రతి ఒక్క బూత్ ఇన్చార్జిలు, బిఎల్వో లు అనుసరించి హౌస్ మ్యాపింగ్ చేయాలని చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మినీ మేనిఫేస్టోలు మేనిఫెస్టో ద్వారా ప్రతి కుటుంబానికి రూ.లక్షా 22వేలు అందుతుందని విషయాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి మండల కన్వీనర్ కె వి కొండయ్య,నందివాడ. క్రృష్ణబాబు ,రమణకుమార్ ,రామకృష్ణ ,పోల్ మేనేజ్మెంట్ పోలూరు శ్రీనివాసరావు ,మన టీడీపీ యాప్ ట్రైనర్ సుకేష్ చంద్ర పండా మరియు మండలంలో గల బూత్ యూనిట్ క్లస్టర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.

ఆకస్మికంగా మోడల్ స్కూల్ సందర్శన

విశాలాంధ్ర-మెంటాడ : మెంటాడ మండలం పెదమేడపల్లి ఎపి మోడల్ స్కూల్ ను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి బి లింగేశ్వర రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల విద్యార్థుల సంఖ్య తక్కువగా వుండడంతో ఉపాధ్యాయులు పనితీరుపై ఆయన మండిపడ్డారు.ఈ విషయంలో ప్రిన్సిపాల్,సిబ్బందికి విద్యావిషయక సూచనలు అందించారు.అలాగే పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాదించేలా ఇప్పటినుంచే ప్రణాళికలు అమలుచేయాలని ఆయన ఆదేశించారు.ఆడపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. మధ్యాహ్నభోజనం పథకం ను కట్టెలను ఉపయోగించకుండా గ్యాస్ పైనే వండాలని నిర్వాహకులకు చెప్పడం జరిగింది. అదేవదంగా డిజిటల్ బోర్డు లను తనిఖీలు నిర్వహిస్తున్న తీరును ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమంత్, వైస్ ప్రిన్సిపాల్ జి వేణుగోపాలం, ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హై స్కూల్ భవనాల తొలగించడానికి అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-మెంటాడ : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. అనంతరం వెంటాడ ఎం.ఆర్.ఓ కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి రాము మాట్లాడుతూ హై స్కూల్ నూతన భవనానికి స్థలం ఉన్న, డబ్బులు జిల్లా పరిషత్ కి అందిన ఇంకా పనులు ప్రారంభించ లేదన్నారు. ఒకవైపు పనులు ప్రారంభించకుండా మరోవైపు పాత బిల్డింగ్ తొలగించడానికి వ్యతిరేకించారు. కొత్త భవనం నిర్మాణం పూర్తయనంతవరకు పాత భవనాలు తొలగించొద్దని, పాఠశాలలో ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందించడం జరిగింది సమస్యలు పరిష్కారం చేస్తామని అమ్మారో హామీ ఇవ్వడం జరిగిందిది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు డి రాము, కే జగదీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-గజపతినగరం: కృష్ణాజిల్లా అవనిగడ్డ న్యాయవాది శ్రీనివాసరావు మీద దాడిని ఖండిస్తూ గజపతినగరం బార్ అసోసియేషన్ బిట్రా సూర్యారావు ఆధ్వర్యంలో న్యాయవాదులు గురువారం విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ లో విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర-విజయనగరం: వివిధ ప్రాంతాల నుంచి నగరంలోకి పలు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ద్వారా వస్తున్న పార్శిల్‌లపై ప్రాంతీయ విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. జి.ఎస్.టి.అధికారులతో కలిసి ట్రావెల్స్ లో వచ్చిన పార్శిల్ బిల్లులు తనిఖీ చేశారు. కొనుగోలు బిల్లులు లేని పార్శిల్ లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ సి.ఐ. ఆర్. అప్పల నాయుడు, డి.ఇ.ఇ. సిహెచ్ సత్యనారాయణ, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చంద్రకళ పాల్గొన్నారు. ప్రాంతీయ విజిలెన్స్ అధికారి ఏ. సురేష్ బాబు ఆదేశాల మేరకు యీ తనిఖీలు చేపట్టామని సి.ఐ. తెలిపారు.

మరుపల్లిలో జగనన్న సురక్ష



విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని మరుపల్లి గ్రామంలో రెండవ గ్రామ సచివాలయం పరిధిలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా జగనన్న సురక్ష తను గూర్చి జడ్పిటిసి గార తౌడు వివరించారు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మరడాన అరుణ కుమారి ఈవో పి ఆర్ డి జనార్దన్ రావు వైస్ ఎంపీపీ దమయంతి సర్పంచ్ రామలక్ష్మి వైసిపి మండల అధ్యక్షులు బూడి వెంకటరావు కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

మెరుగైన సేవలందించేందుకే జగనన్న సురక్ష



విశాలాంధ్ర-డెంకాడ: ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే సీఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా గురువారం గొలగాం పంచాయతీ మోద వలస పంచాయతీల లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అర్హులందరికీ పథకాలన్నీ అందాలని ఇంకా ఎవరైనా ఇతర ఇతర కార్యక్రమాల వల్ల రాని వారికి కోసమే ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ అర్హులైన వారందరికీ ధ్రువ పత్రాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావ వైస్ఎం పీ పీ పిన్నింటి తమ్మి నాయుడు ఎంపీడీవో డిడి స్వరూప రాణి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాలకు శాస్వత రహదారుల నిర్మాణం..

ఎమ్మెల్యే పుష్పశ్రీవాణీ

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నియోజకవర్గంలో అన్ని గిరిశిఖర గ్రామాలకు నాలుగేళ్ళ లో శాస్వత బి.టి రహదారి ల నిర్మాణం జరిగిందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ అన్నారు. గురువారం కురుపాం మండలంలో ఒబ్బంగి పంచాయతీలో పొక్కిరి -ఈతమానుగూడ రోడ్డు నుండి గాణలి వరకు 60 లక్షల తో మంజూరైన 900 మీటర్ల బీటీ రోడ్డు పనికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అలాగే గుమ్మలక్ష్మీ పురం మండలం లక్కగూడ పంచాయతీ సదునుగూడ కు 75లక్షల తో మంజూరైన కిలోమీటర్ బి.టి రహదారి నిర్మాణానికి పూజ చేసి పనులు ప్రారంభించారు. గిరిజన ప్రాంతాల్లో అన్ని గ్రామాల్లో అభివృద్ధి చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తూ గిరిజన పక్షపాత ప్రభుత్వం గా గుర్తింపు పొందిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ లు శెట్టి పద్మావతి ,ధీనమయ్య ,జడ్పీటీసీ లు సుజాత ,రాధ ,సర్పంచ్ లు ,ఎంపీటీసీలు వైస్సార్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

మూడవ శుక్రవారం నాడు ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే

కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాలాంధ్ర ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించ వలసిన ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే ను ఈ నెల 21 న నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగస్తులు వారి సమస్యలను తెలుపుకొనుటకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం ఉదయం 10-30 గంటల నుంచి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పాల్గొని ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు సంబంధించిన సమస్యలు తెలుసుకుంటారనీ, జిల్లాలోని ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

రీ సర్వే పనులు సకాలంలో పూర్తి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-బెలగాం : రీ సర్వే రెండవ విడతలో జిల్లాలో 152 గ్రామాలలో సర్వే పనులు త్వరిత గతిన జరుగుచున్నవని, మ్యుటేషన్ పూర్తిచేయడం జరిగిందని, సర్వే పనులు సకాలంలో పూర్తిచేయడం జరుగుతుందని కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కెఎస్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో రెండవ విడత రీ-సర్వే పనులు, ఉపాధి హామీ పథకం, జగనన్న పాలవెల్లువ, పిఎం కిసాన్ ఇ-కెవైసీ, ఆధార్ సీడింగు, స్పందన, జగనన్నకు చెబుదాం, జగనన్న సురక్ష, భూసేకరణ, కౌలురైతు కార్డులు పంపిణీ, జగనన్న పాలవెల్లువ, జాతీయ రహదారులు, గృహనిర్మాణం తదితర అంశాలపై సమీక్ష చేసారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ పూర్తయిన ప్రాధాన్యతా భవనాలను సంబంధిత శాఖలకు వెంటనే అప్పగించాలని, భవన నిర్మాణ పనులను సెప్టెంబరు నాటికి పూర్తిచేయాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాలలో ప్రజల సమస్యల పరిష్కారంలో సంతృప్తి స్థాయిని పెంచుటకు చర్యలు తీసుకోవాలని, సంతృప్తికంగా లేమని తెలియజేసిన అర్జీదారులను మండల, జిల్లా అడిట్ బృందాలు కలుసుకొని ప్రతి కేసును మరల వెరిఫై చేయాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలలో గల కస్టమర్ హైరింగు సెంటర్లలో అక్టోబరు నుండి రైతులకు సేవలందించేందుకు డ్రోన్లను అందుబాటులోనికి తీసుకురానున్నామని, వాటిని ఆపరేట్ చేయుటకు అవసరమైన అభ్యర్థులకు పైలెట్ శిక్షణను వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. రాష్ట్రంలో కౌలురైతు గుర్తింపు కార్డులు జారీ లక్ష్యం అయిదు లక్షల ఎనభై ఒక్క వేలు కాగా అయిదు లక్షల ఇరవై అయిదువేలు మాత్రమే పంపిణీ చేసారని లక్ష్యం మేరకు కార్డులు జారీచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జేసీ ఆర్. గోవిందరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా. ఎంవిఆర్ కృష్ణాజి, వైద్య ఆరోగ్యశాఖాధికారి బగాది జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి..

నిరాహారదీక్ష కార్యక్రమంలో సిటూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని సిటూ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ డిమాండ్ చేశారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల రెండు రోజుల నిరాహార దీక్ష శిబిరాన్ని జిల్లా కార్యదర్శి రమణ గురువారం సందర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మద్దిల రమణ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ యాప్ ద్వారా హాజరు ఉండాలనే నూతన పద్ధతి ప్రవేశపెట్టిందని, దీని వలన వీఆర్ఏలు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. వీఆర్ఏలలో ఎక్కువ మంది వయసు రీత్యా సచివాలయాలకు, తహశీల్దార్ కార్యాలయాలకు వచ్చి పైన తెలిపిన విధంగా హాజరు వేసుకునే పరిస్థితి లేదన్నారు. సచివాలయాలు, తహశీల్దార్ కార్యాలయాలకు దూరంగా నివాసం ఉంటున్నారని గుర్తు చేశారు. వీఆర్ఏలలో ఎక్కువమందికి సాంకేతికను ఉపయోగించుకునే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. వయసు పైబడిన వారు, నామినేలుగా పనిచేస్తున్న వారు ఫేస్ యాప్ ద్వారా హాజరు ఇవ్వడం సాధ్యం కాదన్నారు. గతంలో 2018లో కూడా ప్రభుత్వం వీఆర్ఏలంతా బయోమెట్రిక్ వేయాలనే నిబంధనను తీసుకువచ్చింది. అప్పుడు కూడా ఆచరణ సాధ్యం కాదని మా యూనియన్ సిటూ చేసిన విజ్ఞప్తి మేరకు బయోమెట్రిక్ నుంచి మినహాయింపు చేశారని తెలిపారు. కావున ఫేస్ యాప్ ద్వారా హాజరు వేయడం వలన కలిగే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వీఆర్ఏలకు మినహాయింపు ఇవ్వాలని ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుందని మద్దిల రమణ వివరించారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ ఫేస్ యాప్ ముఖ ఆధారిత హాజరునుండి వీఆర్ఏలను మినహాయించాలని, వీఆర్ఏలకు 26 వేల రూపాయలు జీతం పెంచాలి లేదా పే స్కేలు అమలు చేయాలి, డీఏతో కూడిన వేతనం ఇవ్వాలని, డీఏ రికవరీ జీవోని ఉప సంహరించుకోవాలని, వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలన్నారు. నామినీలను వీఆర్ఏలుగా నియమించాలని, అర్హులందరికీ విఆర్వో అటెండర్ వాచ్మెన్ గా ప్రమోషన్ ఇవ్వాలి, భూ సర్వే సందర్భంగా వీఆర్ఏలకు టీఏ డీఏలు ప్రభుత్వమే చెల్లించాలని, వీఆర్ఏలకు వేతనంతో కూడిన మెడికల్ లీవ్స్ ఇవ్వాలని, వీఆర్ఏలకు అదనపు పనులు అప్పజెప్పరాదని, వీఆర్ఏలకు గ్రాడ్యుటీ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో వీఆర్ఏల సంఘం శృంగవరపుకోట మండల అధ్యక్షుడు తెరపల్లి అప్పా రావు, వీఆర్ఏలు నరవ దేవుడమ్మ, గెడ్డపు మురళి, అప్పారావు, అలమండ దేవుడమ్మ, గాలి ఏర్రమ్మ, చిల్ల కృష్ణవేణి, పుచ్చల దేముడమ్మ,, ఐనాడా ప్రకాష్,రాజానా అప్పారావు, కింతాడ ముత్యాలమ్మ, రావాడా పైడియ్య, కపరెడ్డి రాము, తెరపిల్లి సూర్యభవానీ, బింపల్లి రాము, జామి రమణ, ఐనాడ రాము పాల్గొన్నారు.

రాష్ట్రంలో పారదర్శక పాలనకు జగనన్న సురక్ష పథకం అమలే ఉదాహరణ

మేయర్ విజయలక్ష్మి,

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో పారదర్శక పాలనకు జగనన్న సురక్ష పథకం అమలే ఉదాహరణని మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అభివర్ణించారు. గురువారం నగరంలోని 39, 40, 41, 42, 43 సచివాలయాల పరిధిలో జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తం 2,200 దృవపత్రాలను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ అవినీతి రహితంగా, రాజకీయాలకతీతంగా ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటికే ప్రభుత్వ సేవలు అందించే ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష పథకం కింద 11 రకాల ధ్రువీకరణ పత్రాలను సులభతర రీతిలో, పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, డివిజన్ కార్పొరేటర్లు భోగాపురపు లక్ష్మి, జి.వి. రంగారావు, జోనలించార్జు బొద్దాన అప్పారావు,రెడ్డి గురుమూర్తి,మారం బాల బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు భోగాపురపు రవిచంద్ర, బాలి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట : ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకే ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే అలజంగి. జోగారావు అన్నారు. గురువారం మున్సిపాలిటీలోని 28 వార్డులోను, మండలంలోని అంటివలస గ్రామంలోనూ రోడ్లకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన దిశగా నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని గతంలో గడపగడపకు కార్యక్రమంలో మీకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులను త్వరలో పూర్తిచేసి ప్రజలకు అంకితం చేయడం జరుగుతుంది ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బి గౌరీశ్వరి, పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, స్థానిక కౌన్సిలర్ సభ్యులు మజ్జి శశికర్, వై త్రినాథ, అర్ చిన్నం నాయుడు, ఎన్ సుధీర్, అర్ శివకుమార్, కో ఆప్షన్ సభ్యులు ఏం వెంకటరమణ, జెసి ఎస్ కన్వీనర్ జీ మాధవరావు, సీనియర్ నాయకులు రెడ్డి రవి కుమార్, ఎన్ వి ఎస్ ఎస్ రెడ్డి, పి శ్రీనివాసరావు, సఫి, ఎస్ ప్రకాష్, కార్యకర్తలు, పలువురు మండల మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు మేయర్, డిప్యూటీ మేయర్ శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో 34 డివిజన్లో 37.10 లక్షల తో నిర్మించనున్న అభివృద్ధి పనులకు మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపనలు చేసారు. జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఎదురుగా పార్కును ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శంకుస్థాపన మాసమహోత్సవాల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. సమస్యను తమ దృష్టికి తెచ్చినట్లయితే వాటి పరిష్కారానికి వెంటనే డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పరిష్కారాన్ని చూపుతున్నారని అన్నారు. ఈ మేరకు నగరంలో 10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలను కూడా చేయనున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లనాటి నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. ప్రజలు కూడా సహకరించి అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, పార్క్ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తే విద్యార్థి యొక్క నైపుణ్యం పెరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు అన్నారు. గురువారము పాత రేగ ప్రభుత్వపాఠశాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేశారు. విద్యార్థులు సమాధానాలు సరిగా చెప్పడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. అలాగే రికార్డులను కూడా పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని కోరారు.

నందిగాం సచివాలయంలో జగనన్న సురక్ష



విశాలాంధ్ర-తెర్లాం: నందిగాం సచివాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిదులుగా మండల అధ్యక్షులు కార్యక్రమ పరిశీలనకు బొబ్బిలి రెవెన్యూ అధికారి పాల్గొన్నారు. ఆర్.డి.ఓ.జగనన్న సురక్ష కొఱకు సచివాలయంలో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సేవా డెస్కులను, సేవలకు వచ్చే ప్రజలకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి అందించిన సేవల వివరాలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీఓ మాట్లాడుతూ పండగ వాతావరణంలో వాలంటీర్లుసచివాలయ సిబ్బంది సహకారంతో 690 సేవా వినతులు పరిష్కారం చూపడంతో పాటుగా 55 ఆధార్ అనుసంధానిత సేవలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ సేవా వినతులను ఎంపీపీ చే ధ్రువ పత్రాలను అందించారు. కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ, వైస్ ఎంపీపీ గారు,గ్రామ ప్రథమ మహిళ సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధి, డిప్యూటీ తహసీల్దార్ మండల పరిషత్ ఏ.ఓ. మండల వ్యవసాయాధికారి, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పర్మినెంట్ చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: కార్మికులను పర్మినెంట్ చేసే వరకు పోరా టాలు కొనసాగిస్తామని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ హెచ్చరించింది.ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘము ఆధ్వర్యంలో పార్వతీపురం మున్సిపల్ ఆఫీసు వద్ద మున్సిపల్ మహిళా కార్మికులు నిరసన దీక్ష గురువారం చేశారు. మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ శంకర్రావు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సింహాచలం మల్లేష్ మహిళలకు దండ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్ ప్రతిపక్ష నాయకుడు హోదాలో ముఖ్యమంత్రిగా కార్మిక వర్గానికి ఎన్నో హామీలు ఇచ్చారని పర్మినెంట్ చేసే సమయానికి పురపాలక సంఘాల కార్మికులను కాకుండా మిగిలిన వారిని చేసి చేతులు దులుపుకోవడం అన్యాయమని రాష్ట్రంలో అప్కాస్ విధానాన్ని తీసుకొచ్చి కార్మికుల పొట్ట కొట్టే చర్యలు పెట్టారని చనిపోతున్న కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఆప్కాస్ అడ్డుకుంటుందని ఆప్కాసన రద్దుచేసి మున్సిపాలిటీల్లో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇచ్చిన న్యాయం చేయాలని పర్మినెంట్ చేసే వరకు సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీదేవి మున్సిపల్ మహిళా కార్మికుల నిరసన దీక్షకు మద్దతు తెలియజేస్తూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలన్నారు అంగన్వాడి యూనియన్ నాయకులు కే రాజేశ్వరి మధ్యాహ్నం భోజన యూనియన్ జిల్లా అధ్యక్షులు రాష్ట్రంలో పనిచేస్తున్న స్కీం వర్కర్స్ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి అందరం ఐక్యంగా పోరాడాలి అన్నారు ఈనెల 27న మున్సిపల్ కార్యాలయాల ఆందోళన వచ్చేనెల 7న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలో కార్మికులందరూ పాల్గొని కార్మికులు చేసే పోరాటాలకు సిఐటియు శ్రామిక మహిళ మద్దతునిస్తారని నాయకులు వి ఇందిర అన్నారు కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ఎం నిర్మల పి ప్రమీల పి సుజాత భవాని ఉప్పలమ్మ సభ్యులు స్థానిక కమిటీ మహిళా కమిటీ నాయకులు పట్టణ పౌరు సంక్షేమ సంఘం నాయకులు పాకల సన్యాసిరావు పట్టణ నాయకులు సంచన ఉమామహేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని మద్దతు తెలియజేశారు చిట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏఒక్క అర్హుడు లబ్ధి కి దూరం కాకూడదనే... జగనన్న సురక్ష

విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్రంలో అర్హులైన ఏఒక్కరూ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధికి దూరం కాకూడదనే సదుద్దేశంతో ప్రతిష్టా త్మకంగా జగనన్న సురక్ష ప్రారంభించటం జరిగిందని ,అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల. పరీక్షిత్ రాజు అన్నారు.. గురువారం జియ్యమ్మవలస మండలం చినమేరంగిలో జగనన్న సురక్ష కార్యక్రమంపై మీడియా సమావేశం చేపట్టారు. జగనన్న సురక్ష మన్యం జిల్లా లో విజయవంతం గా నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అర్హత ఉన్న లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందకుంటే వారు నేరుగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వార పొందవచ్చు అన్నారు. ఇందులో ఆధార్ కు మొబైల్ నెంబర్ లింక్, ప్రభుత్వ పథకాలు అందుకోవడంలో సమస్యలు, ఆదాయ, కుల, వివాహ మొదలైన ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చని అన్నారు. జిల్లాలో 15,004 సచివాలయాలు ఉండగా ఇంతవరకు 10700 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహిం చారని, దీనిలో 27 లక్షల ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లను, 24 లక్షల ఆదాయ ధ్రువీకరణ, మరో 3159 ఓబీసీ సర్టిఫికెట్లను, 5199 ఫ్యామిలీ సర్టిఫికెట్లను సంబంధిత వాలంటీర్ల ద్వారా అందించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ప్రజలు నుండి స్పందన వస్తుందని అన్నారు. మధ్యవర్తిత్వం లేకుండా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు.

హంతకులను ఈ ప్రభుత్వం విడిచిపెట్టదు

డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రెస్ మీట్

విశాలాంధ్ర-పాచిపెంట : అంతకులే ఎవరైనా ఎంతటి వారైనా ఈ ప్రభుత్వం విడిచి పెట్టే ప్రసక్తి లేదని డిప్యూటీ సీఎం పేరుకి రాజధాని అన్నారు. హత్యకు దారి తీసిన వారిని విడిచి పెట్టేది లేదని అన్నారు. రామాంజనేయ చౌదరిని అరెస్టు చేయాలని తెలుగుదేశం నాయకులు ఎందుకు దారుణాలు చేయడం లేదు అర్థం కావడం లేదని అన్నారు. ఒంగోలులో ఓ గిరిజన యువకుడు మృతికి సంబంధించి తెదాపా నాయకులు ముసలి కన్నీరు కారుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు గురువారం మండలంలో పాంచాలి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒంగోలులో గిరిజన యువకుడు మృతి పై తెదాపా నాయకులు చేస్తున్న విమర్శలను ఖండించారు నెలరోజుల క్రితం పై సంఘటన చోటు చేసుకుంటే తెదాపా నాయకులు ఎందుకు స్పందించలేదన్నారు ఆ యువకుడు మృతికి కారకుడైన రామాంజనేయ చౌదరి పై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు ఈ విషయమై కేసు నమోదు చేశారని బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని యువకుడు మృతికి కారకులపై చర్యలు తప్పవని హెచ్చరించారు గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగినా అండగా మా ప్రభుత్వమే నిలుస్తుందని ఇటీవల పోలవరం నియోజకవర్గంలో గిరిజన యువకుడు మృతి చెందితే ప్రభుత్వం ఆదేశాల మేరకు తానే స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 10 లక్షల రూపాయలు చెక్కును అందజేసామని గుర్తు చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కూడా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజన కార్పొరేషన్ గానీ ట్రైకార్ సంస్థ చైర్మన్ నియమాకంగాని గిరిజన సలహా మండలి ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. శాసనసభ చరిత్రలో కమిటీ చైర్మన్లగా ముగ్గురు గిరిజనలని నియమించిన ఘనత వైకాపా ప్రభుత్వానికి దక్కిందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంపై తెదాపా నాయకులు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు ఈయనతో పాటు ఎంపీపీ బి ప్రమీల ఎంపీపీ ప్రతినిధి పాచిపెంట వీరమనాయుడు జె ఏసి మండల కన్వీనర్ తట్టికాయలు గౌరీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో 4 డివిజన్ పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు తీరును తెలుసుకున్నారు. స్థానిక సమస్యల పైన ఆరా తీశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ పాలన పట్ల, అందుతున్న పథకాలు పట్ల ప్రజాస్పందన అనూహ్యంగా లభిస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో పథకాలు అందడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతుందన్నారు. నవరత్నాలు అమలులో దేశంలోనే ఆదర్శంగా ప్రభుత్వ పాలన నిలుస్తుందన్నారు. దళారులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకే ప్రభుత్వ పథకాలు జమ కావడంతో ప్రజలలో సంతోషం వ్యక్తం అవుతుం దన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక శ్రద్ధతో నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేసినట్లు అయింద న్నారు. స్థానిక కార్పొరేటర్లు మారోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ డివిజన్ల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. మాటతప్పని మడమతిప్పని నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన వారంద రికీ పథకాలను అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మరోసారి ప్రజలు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్ర స్వామికి ఆశీస్సులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిష నర్ ప్రసాదరావు, 5వ డివిజన్ కార్పొరేటర్ గాదం మురళి, వైసీపీ నాయకులు కేఏపీ రాజు, చిట్టిళ్ళ రాంబాబు, వజ్రపు శ్రీను పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

– గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మేనిఫెస్టోలో ఇచ్చిన 99శాతం హామీలను నెరవేర్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. 231వ రోజు ఎస్.కోట మండలం, మామిడిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి ప్రజలు సాదరంగా ఆహ్వానించి మంగళ హారతులిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే మన ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, గత ప్రభుత్వ పాలనా వ్యత్యాసాలను చూడాలని సూచించారు. ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలుసుకొని అక్కడికి అక్కడే సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ, నేరుగా ప్రజలతో కలసి వారి కష్టసుఖాలను తెలుసుకుంటూ ఇంకా మెరుగైన పరిపాలన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమౌతుందని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి వారికి ముఖ్యమంత్రి పంపిన లేఖను అందజేస్తూ, మూడేళ్ళలో దేవు డి దయతో, మీ అందరి చల్లని చూపులతో మంచి చేసామని, ఇక ముందు కుడా మంచి చేస్తామని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, జేసీఎస్ మండల ఇంచార్జ్ వాకాడ సతీష్, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ, పోతనపల్లి వెంకటరావు, ఏఎంసీ డైరెక్టర్ డి.పార్వతీ, పుణ్యగిరి డైరెక్టర్ ఈశ్వరరావు, మామిడిపల్లి చిట్టిపోలు మంగ, రమణ, ఎంపీటీసీ గుమ్మడి సన్యాసప్పడు, వైస్ సర్పంచ్ గంగేశ్వరారావు, చిట్టిపోలు కృష్ణ, కె.రమణ, చామలపల్లి సర్పంచ్ జుత్తాడ సూర్యారావు, వెంకటరమణపేట సర్పంచ్ శివ, సీనియర్ నాయకులు కదారి జయశంకర్, చింతల నారాయణ మూర్తి, వి.జగదీష్, నాగ రాజు, ఎస్. గణేష్, ఎస్ కోట ఎంపీటీసీ కదారి అప్పయ్య, వీరనారాయణం సోంబాబు, ఉల్లి శంకర్, అప్పల సత్యం, మోపాడ కోటి, ధర్మవరం అల్లు మహాలక్ష్మి నాయుడు, అధికారులు పాల్గొన్నారు.